4. ఆయు – రారోగ్యబుల నిచ్చి – హాయి – ఆనందంబుల నిచ్చి
అన్ని సుఖభోగంబులిచ్చితివి – ఈ అవనియందు – అన్ని ఆశీస్సుల – నొసగితివి
– నీ కృపల – దలచుచు ॥సృష్టి॥

5. మానవుని – ఆయుష్కాలంబు – మాయమౌ – ఆవిరివంటిదియౌ –
మరుక్షణము – మటు – మాయమౌ పోవు – మానవుని జీవం –
పరమపురమున – ప్రభుతో నుండుటకు – నీ కృపలదలచుచు ॥సృష్టి॥

6. కష్టకాలములందు – కర్తగా – కాచి బ్రోచిన – కన్నతండ్రి –
నష్టములు కలిగినను – నిలిపితివి – నా బ్రతుకు బాటలో –
తోడునీడౌ – కాచిబ్రోచితివి ॥సృష్టి॥

7. శేషకాలపు శ్రేష్టత లెరిగి – స్వామి యేసుని సేవలు చేయను =
అంకితంబు జేతు నా బ్రతుకు – ప్రభు సేవ కొరకు –
కట్ట కడవరి – శ్వాస మట్టునకు – ఆ కృపల దలచుచు ॥సృష్ట॥

– బోండ్ల సైమన్

729 యవ్వన సమాజము సవాలు

చాయ : రాజాధి రాజ రారా

పల్లవి : రారండి – యువతి – యువకులారా – లేలెండి
సిలువదారిపోవ = రారాజు – యేసు రాజు రాజ్యం –
రయముగాను – వచ్చునంచు చాట ॥రారండి॥

1. ఓ .....మారుతున్న నేటి – సమాజంబులో – ఓ ...మారనట్టి
యేసు శక్తి చూపను = మారుమనస్సు పొంది నీవు వేగ – మార్గ
దర్శి యేసు దారిపోవ – మానవాళి – మనస్సు వెల్ల మార్చి –
మంచి సమాజంబును – నిర్మింపన్ ॥రారండి॥

2. ఓ.....ప్రేమ లేని – నేటి సంఘజీవికి – ఓ ....ప్రేమమూర్తి – యేసు
ప్రేమ జూపుచు = ప్రేమ శ్రేష్టమైనదంచు చాటి – ప్రేమ దారి
యెల్లరకును జూపి– ప్రేమధార గ్రోలి నీవువేగ – ప్రేమధార – గ్రోలుడంచు
చాట ॥రారండి॥

3. ఓ.....రక్షణంపు – మార్గమేమో తెలియక –
ఓ .....పాప రోగగ్రస్తులైన– పాపులన్ = పరమ వైద్యు
డేసు చెంతకేగ – పాప రోగమెల్ల – పోవునంచు – భక్తితోడ – చాటి
చెప్పి నీవు – ముక్తి దారి– చూపవేగరండి ॥రారండి॥

4. ఓ.....శాంతి – క్రాంతి లేని – లోకవాసికి – ఓ .....శాంతి – క్రాంతి యేసే
నంచు – చాటుచు = భ్రాంతిలోకమందు ప్రీతి వీడ –
విశ్రాంతి నిచ్చు విశ్వనాధుడంచు – క్రాంతి హృదయమందు నింపి నీవు –
నిశాంతమందు – తుదకు జేరవేగ ॥రారండి॥

5. ఓ.....నూతన – శతాబ్ద – నడుగుపెట్టిన – ఓ .....నవత – యువత –
నూతనోత్సవంబుతో – దివ్యయేసు – రక్షణంపు – వార్తన్ – నవ్యపద్ధతులతో–
నీవు చాటన్ – నిదురబోవు – లోక వాసులెల్లన్ – నిదురలేపి – మేలుకొలుపు
పాడన్ ॥రారండి॥

– బోండ్ల సైమన్

730

చాయ : ఓ దేవ నేను నీ దాపున

పల్లవి :శ్రీయేసు నీ పాద – సేవ చేయుట
ఎంతో శ్రేయంబు చేకూర్చును
నా యేసు నీ పాద సేవ చేయుటచే
నా ఆయాసములన్నియు – అంతరించును ప్రభువా ॥శ్రీ యేసు॥

1. ఘోర పాపిని నేను – నేరంబులను చేసి
దారి తప్పిన ద్రోహిని – కారుణ్యమయుడవే
కరుణించి కాపాడి – దారిలో నన్నుంచి
దరి చేర్చుము తండ్రి ॥శ్రీ యేసు॥

2. దోసకారిని నేను – దోసంబులజేసి
దోసిలొగ్గితి ప్రభువా – దాసుండనో యేసు
నాధా నీదయచేత – దోసంబులనుబాప
దాసునిగ జే కొనుము ॥శ్రీ యేసు॥